
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పరీక్షా ఫీజుల చెల్లింపుకు నేటితో ముగియనున్న సమయం



**నెలూ ్లరు,నవంబరు29 ప్రభాతవార్త-విద్య** 2024లో ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొన దలచిన విద్యార్థుల ఫీజు చెల్లింపు కాలం నేటితో ముగియనుందని ఇంటర్ బోర్డుప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. అపరాధ రుసుము రూ.1000 తో కలిపి డిసెంబరు 1నుండి 15వ తేదీ వరకు ఫీజులు చెల్లించే వెసులుబాటు కల్పిచటం జరిగిందన్నారు. జిల్లాలోని అందరూ ఇంటర్ విద్యార్థులు నిర్ణీత గడువులోగా పరీక్షా ఫీజులు చెల్లించాలన్నారు. అలాగే గ్రామీణస్థాయి నుండి క్రీడలను ప్రోత్స హించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడోత్స వాన్ని నిర్వహించనుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన దలచిని 15 సంవత్స రాలు నిండిన స్త్రీ,పురుషులు అందరూ క్రీడల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. క్రికెట్,వాలీబాల్,కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, వంటి పోటీల్లో పాల్గొన క్రీడాకారులు ఆయా గ్రామస్థాయిలో ఉండే సచ్చివాలయాల్లో గానీ లేదా 1902 కు కాల్ చేసి కాని క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే రిజిష్టేసన్ ప్రక్రియ ప్రారంభమైందని, డిసెంబరు 13 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అలాగే 2024 జనవరి 1వ తేదీకి 18 సంవత్స రాలు నిండిన యువతీ యువకులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. బూత్ లెవెల్ అధికారి కార్యాలయంలో గానీ, ఎన్నికల సంఘం వెబ్సైట్ ద్వారా గానీ ఓటరుగా నమెదు కావచ్చన్నారు. జిల్లాస్థాయిలో అనీ ్న ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల్లో ఓటరు నమోదు కార్యక్రమంపై నోడల్ అధికారితో అవగాహన సదస్సు లు నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. అందరూ ఈ అవకాశాని ్న సద్వినియోగం చేసుకుని ఓటుహక్కును వినియోగించుకోవానలి ఆయన కోరారు.

## సైదాపురం పోలీసు స్టేషన్ తనిఖీ




**సైదాపురం, నవంబర్ 29, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న పోలీసు స్టేషన్‌ను ఆత్మకూరు డీఎస్పీ ఎన్.కోటారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగిందని, స్టేషన్‌లో ఉన్న పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలు, సిబ్బందికి ఉన్న పలు సమస్యలను గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట రాపూరు సీఐ సుబ్రహ్మణ్యం, సైదాపురం ఎస్సై చల్లా వాసు, హెడ్‌కానిస్టేబుల్ నారయ్య, గణేష్, కానిస్టేబుళ్లు ముఖేష్, సతీష్, శ్రీలత తదితరులు ఉన్నారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్29,ప్రభాతవార్త** రాబోవు తుఫాను నేపధ్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నగరమేయర్ స్రవంతిజయవర్ధన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నుండి కురుస్తున్న వర్షాలు రాబేయే తుఫానును దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమైన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వర్షపు నీరు రోడ్లపై నిల్లకుండా ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అండర్ బ్రిడ్జిలతో మోటార్ల సాయంతో నిరంతరం వర్షపు నీటి తోడివేత చర్యలు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.డివిజన్ల వారీగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తామని మేయర్ వెల్లడించారు.

## మనుబోలులో భారీ వర్షం

**మనుబోలు,నవంబర్ 29,ప్రభాతవార్త :** మండల కేంద్రం అయిన మనుబోలు లో బుధవారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది.ఉన్న పళంగా ఆకాశం మేఘావృత్తమై భారీ వర్షం కురివడంతో బండేపల్లి ఆయుకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.40 శాతం లోటు వర్షపాతం వలన చెరువుల్లో నీరు లేక భారీ వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.ఈ తరుణంలో కురుస్తున్న వర్షాలకు రబీ సాగుకు ఎంతో దోహద పడుతుందనీ రైతులు చెపుతున్నారు.

## గొల్లకందుకూరులో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



**నెల్లూరు ,నవంబర్29,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు రూరల్ నియోజకవర్గ,రూరల్ మండల,గొల్లకందుకూరు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మాటఇచ్చిన విధంగా,పగటి పూట 9గంటల ఉచిత కరెంటు,రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యంకు గిట్టుబాటు ధర,నాణ్యమైన విత్తనాలు,ఎరువుల సరఫరా చేయడం జరుగుతుంది.రైతులకు స్థిరీకరణనిధి ఏర్పాటు చేసి వారిని ఆదుకోవడం,ఇన్పుట్ సబ్సిడీ అందజేయడం జరిగిందన్నారు.విద్యార్థులకు విదేశీవిద్య,నూతన వధూవరులకు కళ్యాణమస్తు,షాదీ తోషా వంటి పథకాల ద్వారా వారి కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితిని చేకూర్చడం జరుగుతుంది.భూరక్ష ద్వారా చాలా కాలంగా అనుభవంలో ఉన్న భూములపై వారికి శాశ్వత హక్కు కల్పించడం,నియోజకవర్గానికి సంబంధించి జిల్లా పరిషత్ 15వ పైనాన్స్ నిధుల నుండి 28పనులు,సాధారణ నిధుల నుండి 20పనులు మొత్తం కలిపి 3కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.గొల్లకందుకూరులో బీసీ కాలనీల అంగన్‌వాడీ సెంటర్‌కు గాను ప్రహరిగోడ నిర్మాణం కొరకు జిల్లా పరిషత్ 15వ పైనాన్స్ నిధుల నుండి 6లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయకుమార్,వైసీపీ మండల అధ్యక్షులు పుచ్చలపల్లి రాం విప్రసాద్‌రెడ్డి,జెసిఎస్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో,గ్రామప్రజలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ



**నెలూ ్లరు,నవంబరు29 ప్రభాతవార్త-విద్య :** కేజీబీవీ విద్యాసంస్థల్లో పార్ట్‌టైం పిజీటీలగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాన్ని 12వేలనుండి 26వేలకు పెంచుతూ ప్రభుత్వం జీఓ విడుదల చేయటం పట్ల తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు పిజీటీలకు ఆరి _కంగా ఊతమిచ్చే విధాంగా వారిని ప్రోత్స హించటంలో భాగంగా జీతాల పెంపు జీఓను నేడు విడుదల చేయటం సంతోషదాయకమన్నారు. అనేక మార్లు ఈ అంశంపై ముఖ ్యమంత్రికి పలుమార్లు వన్నవించటం జరిగిందని గుర్తుచేశారు. జీఓ విడుదలకు కృషిచేసిన ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, విద్యాశాఖమంత్రి బోత్ర సత్యనారాయణ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## టిప్పరు, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**విడవలూరు,నవంబర్29,ప్రభాతవార్త** పెళ్లి వేడుకలకు వెళ్తున్న వ్యక్తి దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన బుధవారం విడవలూరులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు మేరకు విడవలూరు మండలం అన్నారెడ్డిపాలెంకు చెందిన ఈదురు రామయ్య(55) తన సతీమణితో కలిసల ద్విచక్ర వాహకంపై బుచ్చిరెడ్డిపాలెం వైపు వివాహానికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్‌ను అతివేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.భార్యకు గాయాలైయ్యాయి.మృతుడికి భార్యతోపాటు ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.దీంతో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

# పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు

**నెల్లూరు అర్బన్,నవంబర్29,ప్రభాతవార్త** బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పలు జిల్లాల ఏర్పాటుకు వర్చువల్‌గా ప్రారంభోత్స వాలు,శంకుస్థాపనలు చేశారు.నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్‌ఆర్‌శంకర్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వ రి నా రా య ణ న్ , ఏ పీ ఎ ం ఐ వీ వి డి శ్రీనివాసులు,ఇండస్ట్రీస్ జీఎం సుధాకర్,ఏపీఐఐసీ జడ్ఎం విజయరత్నం తదితరులు హాజరైయ్యారు.నెల్లూరు జిల్లాకు సంబంధించి ముత్తుకూరు మండల వెస్ట్ నాగులదొరువు నరగామంలో 250కోట్లతో నిర్మించిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ లిమిటెడ్ వంటనూనె కంపెనీ ప్రారంభోత్స వం,ఆత్మకూరు మండల నారంపేట గ్రామంలో 23.43కోట్లతో ఎంఎస్ఎంఈ సిడిపి ఇండస్ట్రీయల్ పార్క్ రెండోదశ మౌళిక వసుతలు కల్పనకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ అధికారులతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా,పరోక్షంగా 1150ఉద్యోగాలు లభిస్తాయన్నారు.ప్రతిరోజూ సుమారు 1400టన్నుల సన్‌ఫ్లవర్,పామాయిల్ పరిశ్రమల ద్వారా ఉత్పత్తి అవుతుందన్నారు.ఆత్మకూరు మండలం నారంపేట వద్ద ఇండస్ట్రీయల్ పార్కు మౌళిక వసుతల కల్పనకు పెద్దపీట వేస్తూ,పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి,గోకుల్ ఆగ్రో రిసోరెట్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ రామాంజనేయులు,ఏపీఎంఐపీపిడి శ్రీనివాసులు,ఇండస్ట్రీస్ జీఎం సుధాకర్,ఏపీఐఐసీ జడ్ఎం విజయరత్నం,సురేష్,శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి ప్రధాత జగనన్నను మళ్లీ గద్దెనెక్కించాలి

**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేసి అభివృద్ధి ప్రధాతగా పేరుతెచ్చుకున్న జగన్మోహన్‌రెడ్డిని ఈసారి కూడా సియంగా గద్దెనెక్కించాలని నెల్లూరు జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 28వ వార్డులో వైసిపి నేత చెన్ను ప్రసాద్‌రెడ్డి నాయకత్వంలో బుధవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారికి వైసిపి నేత చెన్ను ప్రసాద్‌రెడ్డి దంపతులు గజమాల వేసి సత్కరించారు.

అనంతరం చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు వైసిపి నేతలతో గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి జగనన్న పాలనపై అవగాహన కల్పించారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం జగనన్న అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న జగనన్నను రానున్న ఎన్నికలలో దీవించి సియంగా కూర్చోబెట్టాలని కోరారు. ఈ వార్డులో ఈ నేతలకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టి దుశ్శా లువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ,అయ్యవారు కృష్ణారెడ్డి, కుందుర్తి కామయ్య, దేగా రామయ్య యాదవ్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, నున్నా మురళి, కోటా వెంకట్, నాగాచారి, వైసిపి నేతలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

**కందుకూరు,నవంబర్29,ప్రభాతవార్త** బుధవారం ఉదయం ఉలవపాడు ఎన్‌జెడి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,సబ్‌కలెక్టర్ శోభిక,జడ్పి సీఈఓ చిరంజీవి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రజల నుండి అందిన అర్జీలను నిర్ణీతకాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మే9 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించిందని,అందులో భాగంగానే గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండలకేంద్రాల్లో ముందుగా షెడ్యూలు ప్రకటించి ప్రతి బుధ,శుక్రవారాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఉలవపాడులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు.రెవెన్యూ,సర్వే,వారసత్వం భూముల మ్యూటీషన్లు,ఇళ్లస్థలాలెఉ,మౌళిక వసతులు కల్పన మొత్తం సమస్యలపై 80అర్జీలను ప్రజలు అందజేయడం జరిగిందని నిర్ణీత గడువులోగా ఈ అర్జీలను పరిష్కరించేందు కు చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో నుడావిసి బాపిరెడ్డి,సిపిఓ పోలంరాజు,. హౌసింగ్, డ్వామా,పీడీలు నాగరాజు,వెంకట్రావు,జిల్లా ఉద్యానవనశాఖ అధికారి నిర్మలాదేవి,సమగ్ర శిక్షణ ఏపీసీ ఉషారాణి,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పలువురు జిల్లా,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషి

**నెల్లూరు అర్బన్, నవంబర్29,ప్రభాతవార్త** బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా పునశ్చరణ,ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్ల నమోదైఉండాలనే లక్ష్యంతో భారత ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఖచ్చితంగా పాటిస్తూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత నెల అక్టోబర్27న సమీకృత ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని,అక్టోబర్ 27నుండి డిశంబర్ 9వ తేదీ వరకు స్వీకరించిన అభ్యంతరాలను డిశంబర్ 24వ తేదీనాటికి పారదర్శకంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతఇ పోలింగ్ కేంద్రం పరిధిలో డిసెంబర్ 2,3తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించి క్లేయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ సీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 4,5వ తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించి క్లేయిమ్స్ అండ్ ఆబ్లిగేషన్స్‌స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కొన్ని రాజకీయ పార్టీలు వారు మాత్రమే బూత్‌లెవల్ ఏజెంట్స్ నియమించుకోవడం జరిగిందని,మిగిలిన రాజకీయ పార్టీల వారు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో నియమించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,వైసీపీ ప్రతినిధులు సురేంద్రబాబు,టిడిపి ప్రతినిధులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి,బిజెపి ప్రతినిధులు రాజేష్,బిఎస్పీ ప్రతినిధులు శ్రీరామ్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం ద్రోహి జగన్



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** గత తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు హయాంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం 17 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని వైసీపీ అధికారంలోకి రావడంతోనే నవరత్నాలకు దారిమళ్ళించి ముస్లింల కడుపుకొట్టిన ద్రోహి జగన్ అని, మాజీ శాసనమండలి చైర్మన్ మొహమ్మద్ అహ్మద్ షరీఫ్, ధ్వజమెత్తాడు, బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిధులుగా షరీఫ్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ముస్టాక్ అహ్మద్, రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ హయాత్‌బాబా, రఫీ, టీడీపీ హెచ్‌ఆర్‌డి కమిటీ సభ్యుడు ఎస్పీ సాహెబ్, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరీఫ్, అబ్దుల్‌అజీజ్‌లు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం గురించి ప్రశ్నిస్తుంటే, వైసీపీ వాళ్ళు నవరత్నాల పేరు తప్పించుకుంటూ ముస్లింలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలను దగా చేస్తుంటు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఏమి చేస్తున్నాడని వారు ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుతో కలిసి నాతరం ముస్లిం నేతలు ప్రజలకు ఎనలేని చేశామని షరీఫ్ అన్నారు. అబ్దుల్‌అజీజ్‌కి టీడీపీ అధికారంలోకి రావడంతోనే ఉన్నతమైన పదవి వరిస్తుందన్నారు. దీంతో రాష్ట్రంలో ఉన్న 60లక్షలమంది ముస్లిం ప్రజానీకానికి సహకారం అందించే బాధ్యత ఆయన వహిస్తారన్నారు.

దీంతో రాష్ట్రంలోని ముస్లింలకు ఒక దిక్సూచిలా ఉంటాడన్నారు, ఈ విషయాన్ని ఇప్పటికే చంద్రబాబు, లోకేష్‌లతో చర్చించామని వారు సుముఖత వ్యక్తం చేశారని ఎమ్మెల్సీ చైర్మన్ షరీఫ్ వివరించాడు. స్వయంకృషితో జీవిస్తూ సమాజం కోసం తమవంతు కృషి చేయాలని పనిచేస్తున్నవారు ముస్లిం నాయకులని అబ్దుల్ అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఏపీ చంద్రబాబు తప్ప మరెవరూ కాపాడలేనరి తేటతెల్లం అవుతోందన్నారు. ముస్లిం సామాజికవర్గంలో చేతివృత్తులు, చిరువ్యాపారులు అధికంగా ఉన్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తానే బడుగు,బలహీనవర్గాలకు సబ్సిడీతో వ్యాపారులకు సహకరిస్తున్నట్లు, మైనార్టీలకు కూడా 50శాతం సబ్సిడీతో పరిశ్రమల ఏర్పాటుకు కోటి రూపాయలు రుణాలు మంజూరు చేసేవిధంగడా చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు. ముస్లింలంతా ప్రజా సమస్యలను తెలుకోండని, వాటిని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిద్దామన్నాడు. గత ఎన్నికల శైలి వేరని, రానున్న ఎన్నికల శైలి వేరుగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో సానుభూతితో కాదని, చైతన్యంతో పనిచేయాలని అజీజ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సులో జాఫర్‌షరీఫ్, నన్నేసాహెబ్, రఫీ, ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## బాబు వస్తేనే బాగు



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** : చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంతోపాటు మన కుటుంబాలు కూడా బాగుంటాయని టీడీపీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 6గంటలకు వనంతోపు సెంటర్ నుంచి కోటంరెడ్డి లక్ష్మమందితో మాటామంతి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని శ్రీధర్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటువేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

## పడమటిపాలెంలో వికసిత్ భారత్



**సంగం నవంబర్ 29 ప్రభాతవార్త** : సంగం మండలం పడమటిపాళెం గ్రామంలో ఎంపిడిఓ గోపి నేతృత్వంలో వికసిత్‌భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రోన్‌లు పొలాలలో ఏ విధంగా ఉపయోగపడుతాయో ఆయన గ్రామస్తులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబందించిన 18 రకాల కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేఖంగా కార్యక్రమం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి, సచివాలయ సిబ్బంది, ఆర్‌బికె సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయాలి



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాకరంగా క్రీడాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలని కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. కావలి జెడ్పీ క్రీడా మైదానంలో బుధవారం 28 సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లకు అవగాహన కల్పించారు. క్రీడాకారుల రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. సచివాలయ పరిధిలో నివసిస్తున్న 15 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు వారికి ఇష్టమైన ఆటలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. సచివాలయంలో కానీ, దయల్ 1902 ద్వారా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, ఎంఇవో, పిఇటిలు పాల్గొన్నారు.

## దళిత శంఖారావాన్ని జయప్రదం చేయాలి



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** : వైసిపి ప్రభుత్వం దళిత వర్గాలను అణిచివేసి అన్యాయం చేస్తోందని టిడిపి ఎస్సీ సెల్ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దళితులను మేలుకొల్పేందుకు డిసెంబరు 1వ తేది దళిత శంఖారావాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్ మాదిగ, ఉపాధ్యక్షురాలు కొల్లూరు అశ్వని, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌లు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం దళిత వర్గాలకు తీరని అన్యాయం చేస్తూ ఆదుకుంటున్నట్లు అబద్దపు ప్రచారాలు చేస్తుందని దుయ్యబట్టారు. ఎస్సీల ప్రాణాల్ని తీసే విధంగా ఈ ప్రభుత్వం హింసిస్తుందన్నారు. వైసిపి అనైతిక చర్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వైసిపి రాక్షస ప్రభుత్వంపై పోరాడి రానున్న ఎన్నికలలో టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి దళితుడు పాటుపడాలన్నారు. లేకుంటే దళితులు జీవించే హక్కును కోల్పోతారని హెచ్చరికలు చేశారు. డిసెంబరు 1వ తేది నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని జిపిఆర్ కళ్యాణమండపంలో జరుగుతున్న దళిత శంఖారావానికి దళితులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ నేతలు సునీల్, మోడేగుంట శ్రీనివాసులు, మారుపూడి గోపీ, కత్తి అజయ్, బండ్ల వేణు, జి.వి.సురేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పేదవాడి జీవిన విధానంలో ఉహకందని మార్పులు



**కలువాయి నవంబర్ 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమపథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపలాలు అందిస్తు వారి జీవన విధానంలో ఉహకందని మార్పులతో నాలుగున్నార సంవత్సరంలో పేదవారిని ఆర్దికంగా అభివృద్ధి చేసిందని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కనుపూరుపల్లి సచివాలయ పరిధిలోని వెరిబుట్లపల్లిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో సంక్షేమపథకాల డిస్ప్లేని ఆవిష్కరించారు. ప్రభుత్వం నుండి లబ్దిదారులు పొందిన సంక్షేమపథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి వారికి అందజేశారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అనీల్‌కుమార్‌రెడ్డి పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్, ప్రజలతో మమేకమై మాట్లాడుతు ఎన్నికల ముందు అందరు హామిలు ఇస్తారు కాని ఇచ్చిన హామిలను నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనని స్పష్టం చేశారు. అదే విధంగా సచివాలయ పరిధిలో ప్రత్యక్ష నగదు బదలీద్వారా లబ్దిదారులకు 15 కోట్లా 53 లక్షల రూపాయాలను అందించడం జరిగిందని గ్రామ అభివృద్ధి స్దాయిలో భాగంగా 4 కోట్లా 70 లక్షల రూపాయాలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని వారు వివరించారు. అర్హత ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేయూత నిస్తు గతంలో ఎన్నడు లేని విధంగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికలలో కూడా ప్రభుత్వం ఏర్పాటు దిశగా అధికారాన్ని కట్టబెట్టాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి, సర్పంచ్ జి.రమణమ్మ, ఎంపిడిఓ కె గోవర్దన్, ఇఒపిఆర్‌డి నారాయణ, వాలింటరీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## నేడు వ్యవసాయ మంత్రి మనుబోలు రాక

**మనుబోలు, నవంబర్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రం అయిన మనుబోలు కు గురువారం ఉదయం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి వర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి రానున్నరనీ మండల పార్టీ కన్వీనర్ పి.హరిగోపాల్‌రెడ్డి తెలిపారు. స్ధానిక కొదండరామపురం సిపిఆర్ కళ్యాణ మండపంలో అసైన్‌మెంట్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమములో పాల్గొంటారనీ తెలిపారు. అసైన్‌మెంట్ భూములుకు అర్హులైన రైతులు పాల్గొనలని కోరారు.

## కోడూరు2లో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే



**తోటపల్లిగూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త** : మండలంలో కోడూరు టూ సచివాలయం పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపీడీఓ ప్రత్యూష సమక్షంలో కోడూరు గ్రామాభివృద్ధిపై సూచిక బోర్డును, ఉప సర్పంచ్ కావలిరెడ్డి రంగారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, వైస్ ఎంపీపీ కంచి నీలమ్మ, ఆగాల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బోర్డును ఆవిష్కరించాఉ. సచివాలయాల వాలంటీర్లకు మెటీరియల్ సామాగ్రి అందజేసి అనంతరం జెండాను ఎగురవేశారు. సందర్భంగా మండల అధ్యక్షులు శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంలో సచివాలయాల వాలంటీర్ల వారి బాధ్యతను ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డికి రాబోయే ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సీ టి.సునీల్ కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5వ డివిజన్‌లో జనసేన జెండా ఆవిష్కరణ



**నెల్లూరు, నవంబరు29 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్ధానిక 5వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం సెంటర్‌లో బుధవారం జనసేనపార్టీ జెండా ఆవిష్కరణను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మిడియా ప్రతినిధి, నెల్లూరు నగర నియోజకవర్గ నిర్దేశకులు వేములపాటి అజయ్ ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణను నిర్వహించటం జరిగిందన్నారు. నెల్లూరు నగరంలో చిరు అభిమానులు, చిరంజీవి యువత సీనియర్ నాయకులు, మెగా అభిమానులు క్రీయా శీలక సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరిని అందరిని ఓ తాటిపై తీసుకువచ్చి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. క్రీయా శీలక సభ్యత్వంలోకూడా నగరంలో తాము 1500కు పైగా సభ్యత్వాలు ఒక్క నగరం నుండే నమోదు చేయటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం, నాయకులు నాదెండ్లమనోహర్, అజయ్ సూచనలతో అన్నీ ప్రధాన కూడళ్లలో జెండా ఆవిష్కరణలను ఏర్పాటుచేసి పార్టీని మరింత బలోపేతం చేయనున్నామని స్పష్టంచేశారు. గతంలో వైకాపా వాలంటీర్లతో అందరి ఇండ్లకు తిరిగి ఓటర్ల వ్యక్తిగత సమాచారం తోపాటూ ఓటిపి లను అడిగి తెలుసుకుని అనేక నేర కార్యక్రమాలను పాల్పడారని, వారికి ఎటువంటి శిక్షలు విధించారో వివరించాలన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం నాయకులు కేవలం ఓటర్ల వెరిఫికేషన్ చేస్తుంటే వైకాపా నాయకులు వారిపై దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఇది ప్రజా స్వామ్యానికి మాయని మచ్చ అని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ని ప్రజలు చిత్తుగా ఓడించటం ఖాయమన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయం చేసేందుకు సహకరించిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు మోషా, గుర్రం కిషోర్‌బాబు, 11వ డివిజన్ ఇన్‌చార్జ్ రమణ, కార్యదర్శి చిన్ని పృధ్వి, ఊటుకూరు రమేష్, దత్తాత్రేయ, వెంకటరమణ, హేమచంద్ర, షాజహాన్, ఖలీల్, కేశవ, ప్రశాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రష అభివృద్ధి జగన్మోహన్‌రెడ్డి తోనే



**విడవలూరు, నవంబర్29, ప్రభాతవార్త** : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమవుతుందని మండల గౌరవ అధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలో స్ధానిక నాయకుడు ప్రసాద్‌రెడ్డి, తాత ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన వైసీపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ జెండాను ఎగరవేసి సచివాలయంలో సంక్షేమపథకాల ప్లాకార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు, విద్య, ఆరోగ్యంకు పెద్దపీట వేస్తున్నారు. వాలంటీర్లు సచివాలయ సిబ్బందిప్రతి ఒక్కరు ప్రజలకు తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ఎవరు చేయని విధంగా ఎన్నికల్లో చెప్పిన మాటప్రకారం ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమం చేసి చూపిస్తున్నాడనిత ఎలిపారు. అదేవిధంగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బాధపడే ప్రతి కుటుంబాన్ని తనసొంత కుటుంబంలా ఆదుకుంటూ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్ట్ తరుపున పేదలకు సాయం చేయడం ఏ ఎమ్మెల్యేకి ఆదుకోని విధంగా ఆదుకుంటున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రమ, శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి శాస్త్రి, కృష్ణ, వీఆర్వో కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సునీల్, డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయశ్రీ, మహిళా పోలీస్ సుమలత, ఏఎన్ఎంపెంచలమ్మ, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాసులు, వైకాపా నాయకులు రాంబాబు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సదస్సుకు తరలివెళ్లిన టిడిపి ముస్లిం నేతలు



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ నెల్లూరు కార్యాలయంలో బుధవారం జరిగిన ఉమ్మడి నెల్లూరు జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుల అవగాహన సదస్సుకు కావలి నుంచి ముస్లిం నేతలు తరలివెళ్లారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో వాహనాలలో తరలివెళ్లారు. చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలని, మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలని, నారా హమారా-టిడిపి హమారా అంటూ ముస్లిం మైనార్టీ నేతలు నినాదాలు చేశారు.

## విద్యా రంగ సంస్థల పరిష్కారానికి చలో కలెక్టరేట్



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు దుయ్యబట్టారు. కావలి పట్టణం కసాయి వీధిలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలేజి, స్కూలు, హాస్టల్ సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 1వ తేది చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విజయవంతం చేయాలన్నారు. నెల్లూరు నగరంలో వున్న విఆర్ డిగ్రీ కళాశాలని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల, ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి అమ్మఒడి ఇవ్వాలన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ వుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్వర్వులను వెనక్కి తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యాదీవెన పథకంలో నాలుగు దఫాలలో చివరి దఫా గత రెండు సంవత్సరాలు అమలు చేయలేదన్నారు. వసతి దీవెన 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 10 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1600 కోట్ల రూపాయలు మిగిల్చుకుందన్నారు. ఇవన్ని చూస్తుంటే కొత్తగా పెట్టిన నిబంధన కూడా పథకాలలో కోతలు విధించేందుకేనని స్పష్టమవుతుందన్నారు. పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, సూర్య, సాయి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుకి తీవ్ర గాయాలు



**ఇందుకూరుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త** : ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో ఉదయాన్నే రైతు తన మూడు ఎకరాల పొలంలో మోటార్ వేసుకొని పక్కనే ఉన్న తూముపై కూర్చొని ఉండగా అతి వేగంతో మినరల్ వాటర్ సప్లై చేసే వ్యాన్ తూముతో సహా ఆ రైతును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ రైతుకు తీవ్ర గాయాలు కాగా, రైతు రెండు కాళ్ల తీవ్రంగా దెబ్బతినగా తూము మొత్తం నేలమట్టం అయింది. గంగపట్నం హరిజనవాడకు చెందిన మల్లీ అనే రైతుకి తీవ్ర గాయాలు కాగా వెంటనే క్షతగాత్రుడిని నెల్లూరులోని ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రబాబు జరిగిన ఘటనని విచారిస్తున్నారు. హాస్పిటల్లో సంబంధిత పోలీసులు మెడికల్‌లీగల్ కింద ఫిర్యాదు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు.

## ముదివర్తిపాలెంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే



**ఇందుకూరుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త** : మండలంలోని ముదివర్తిపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సొసైటీ బ్యాంకు చైర్మన్ మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసరెడ్డి, మండల ఏపీ డీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఆయన చెప్పిన ప్రతి హామీని నెరవేర్చారని ప్రతి పథకం లబ్దిదారులకు నేరుగా చేరుతుందని, జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు ఏ పార్టీలు అని చూడకుండా చెప్పినట్లుగా నిస్వార్ధంగా ప్రతి పథకం లబ్దిదారులకు అందుతుందని అలాగే ఇందుకూరుపేట మండలంలో అభివృద్దికి ఎంతగానో కృషి చేసిన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డిని మనం అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించుకోవాలని నాయకులకు, ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరించి శ్రీనివాసరెడ్డి నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ శంకరయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, సునీల్‌రెడ్డి, మధురెడ్డి, మనోహర్, నాయకులు పాల్గొన్నారు.

## మిగులు భూములు పంపిణీ చేయాలి



**అల్లూరు, నవంబరు 29 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని మిగులు భూములను పంపిణీ చేయాలని బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ అల్లూరు మండలంలోని నార్తుఆమలూరు, సింగపేట గ్రామాలలో మిగులు భూములను ప్రభుత్వం గిరిజనులకు, దళితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గోగులపల్లిలో గిరిజనులు, యానాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం వల్ల కాలువ గట్లపై సుమారు 40 గిరిజన కుటుంబాలు నివసిస్తుంటే వారిలో ముగ్గురిని పాములు కాటేసి మరణించిన సంఘటనలు వున్నాయని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం దళిత, గిరిజనులకు మిగులు భూములు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. వందల ఎకరాలలో ప్రభుత్వ భూములలో గ్రావెల్ తవ్వే వారిపై చర్యలు తీసుకొని పిడి యాక్ట్ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు, గడ్డం ప్రసూనమ్మ, కాకి వెంకయ్య, దొరసానమ్మ, మాల్యాద్రి, నరసమ్మ, జెడ్డా వాసు తదితరులు పాల్గొన్నారు.

## సింగపేటలో మా నమ్మకం నీవే జగనన్న



**అల్లూరు, నవంబరు 29 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట సచివాలయం వద్ద మా నమ్మకం నీవే జగనన్న డిస్ప్లే బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైసిపి నగర అధ్యక్షుడు దండా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాల ద్వారా సింగపేట సచివాలయ పరిధిలో ఎన్నో కుటుంబాలకు లబ్దిచేకూరిందన్నారు. రాబోయే రోజుల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా, ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కావలి ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరు నగర పంచాయతీ ఇవో వరప్రసాద్, స్థానిక వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట

**నెల్లూరు సిటీ, నవంబర్29, ప్రభాతవార్త** క్రీడల ద్వారా గ్రామస్థాయి నుండి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభన గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడం, క్రీడా స్ఫూర్తిని పెపొందించడమే లక్ష్యంగా యువత కోసం ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరం కార్యక్రమాన్ని చేపట్టిందని ఆదాల ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 50రోజుల పాటు క్రీడాసంబరాలు జరగనున్న నేపథ్యంలో నెల్లూరు నియోజకవర్గంలోని ఆసక్తిగల యువతీ యువకులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఎంపీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల కోసం ఈ నెల 27వ తేదీ నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభించబడ్డాయని, ఆనలైన్ లింక్ ద్వారా వార్డు సచివాయలాల్లో, 1902లనే నెంబర్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ క్రీడల్లో 15ఏళ్ల పైబడిన వారు ఎవరైనా పాల్గొనవచ్చునని ఎంపీ సూచించారు.

## బోగోలు బిట్2లో రూ.26 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు

**బిట్రగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్ 2 సచివాలయ పరిధిలో డిబిటి, నాన్ డిబిటి కింద 26 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తెలిపారు. బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలో అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల డిస్ప్లే బోర్డు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా సచివాలయాల ద్వారా లబ్దిదారులకు ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. పలు సంక్షేమ పథకాల్ని లబ్దిదారులకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోమారు రాబోయే ఎన్నికలలో సియంగా చేయాల్సిన అవశ్యకత వుందన్నారు. కావలి నియోజకవర్గానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, లోక్‌సభ స్థానానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ పందిపాటి అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిటిసి మందా కౌసల్య, వైసిపి సీనియర్ నేతలు పర్రి అంకులయ్య, తుమ్మల రమణయ్యానాయుడు, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు,వార్డు సభ్యులు కుందుర్తి వేణు, మిట్టా ఆదిలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణ చర్యలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**కావలి రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త :** డిసెంబరు 1వ తేది ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం ఆశానికేతన్ రూరల్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ చర్యలపై విద్యార్థులకు గత రెండు రోజుల నుంచి వ్యాసరచన పోటీలు జరిగాయి. కావలి పట్టణంలోని జూనియర్ కళాశాలలో, జమ్ములపాళెం వద్ద వున్న శ్రీ సాయి విద్యాసంస్థలలో హెచ్ఐవి-ఎయిడ్స్ లక్షణాలు నివారణ చర్యలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు పది కళాశాలలు, 10 హైస్కూల్స్ నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.వ్యాసరచన పాల్గొన్న విద్యార్థులకు సిద్దార్ధ బిఇడి కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ నరహరి కృష్ణమూర్తి పేరు మీద ఆయన కుమార్తె కమలా శాస్త్రి, రోటరీ క్లబ్ అధ్యక్షులు దినేష్‌లు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాసంస్థల డైరెక్టర్ బత్తిన అయ్యలరెడ్డి, ఆశానికేతన్ సిబ్బంది జెనోహ, సుబ్బారావు, కృష్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

## భాదితులకు మద్దతుతెలుపుదాం




**జలదంకి,నవంబర్29,ప్రభాతవార్త:**ఎయిడ్స్ మహమ్మారి బారినపడి ఎంతోమంది మృత్యువాత పడ్డారు,మరెందరో కునారిల్లుతున్నారు.వైరస్ కారణంగ మరణించిన వారిని గుర్తుంచుకోవడం,జీవిస్తున్న వారికి మద్దతునివ్వడం వారిలో మనోధైర్యం కల్పించడం వంటివిచేసి దాని నిర్మూలకు గట్టిగ ప్రతివక్కరు కృషిచేయాలని తహసిల్‌దార్ రమణారావు పేర్కొన్నారు.డిశంబర్ ఒకటిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కరించుకొని స్తానిక శ్రీసాయి కళాశాలలో ఓకార్యక్రమం నిర్వహించారు.కళాశాల అధినేత అయ్యల్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసిల్‌దార్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ఉద్దేశ్యం అక్వైర్డ్ ఇమ్యునో డిఫిషియెన్సీ సిండ్రోమ్‌తో బాదపడుతున్న వారికి మద్దతునివ్వడం ఎంతో మానవీయత అన్నారు అదేసమయంలో దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు.హెచ్ఐవిని ఎదుర్కోవడంలో సాదించిన పురోగతిని మరియు నివారణ వాక్సిన్‌ను కనుగొనడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను వివరించారు.కరస్పాడెంట్ అయ్యల్‌రెడ్డి మాట్లాడుతు దీనిపై అపోహలు తొలిగిద్దాం అవగాహన పెంచుకుందామని పిలుపునిచ్చారు.బాదితులపట్ల జాలి,దయ కనపరచడం వంటివాటితో మనోధైర్యం కలుగుతుందని అన్నారు.కావున ప్రతివక్కరు దీని నిర్మూలనకు పాటుపడాలని తెలియజేశారు.అనంతరం ఎయిడ్స్‌పై హైస్కూల్ విద్యార్దులకు కాంపిటేషన్ నిర్వహించారు.విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఎం.ఇ.ఒలు శ్రీదర్,నాగేశ్వరరావు,జలదంకి జల్లాపరిషత్ ఉన్నతపాఠవాల ప్రధానోపాధ్యాయుగు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి , సంక్షేమం జగన్‌తోనే సాధ్యం



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు , జగనే మా నమ్మకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి దృడంగా పెట్టుకున్నారన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా వైద్య రంగంలో కూడా వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల ముంగిటికే వైద్యసేవలు అందించేలా సచివాలయ స్థాయిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకు 108 అంబులెన్స్‌లు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో అదే రీతిలో మూగ జీవాలైన పశువులకు కూడా అంబులెన్స్ ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే మంజూరు అయ్యే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత ఉంటే చాలు పార్టీలు, వర్గాలు, కులాలు చూడకుంఆ ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల ముంగిటికే చేరుస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కావాల్సిన యూరియా, తదితర వాటిని రైతులకు అందించేలా చొరవ తీసుకున్నారన్నారు. ఇటువంటి సంక్షేమ పథకాలు మరలా ప్రజలకు అందాలంటేచ ముఖ్యమంత్రిగా మరలా జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని మరలా రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఏర్పాటు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు వలంటీర్లు ఉన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలి



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈవో రహీమ్ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు వారికి వచ్చిన ఆలోచనలను మిగతా ఉపాధ్యాయులతో షేర్ చేసుకుని బోధనలో నూతన మెళుకువలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్దతులపై విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, రాధారాణి, ప్రసాద్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ కాంప్లెక్స్ స్థాయి శిక్షణా కార్యక్రమంలో కోవూరు, బుచ్చి, మండలాలకు సంబంధించిన లెక్కలు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత ఆడుదాం ఆంధ్ర క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం రూపొందించిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం వలంటీర్లకు క్రీడా పోటీల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడలు డిసెంబర్ నెలలో ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలకు సంబంధించిన రెఫరీలుగా వలంటీర్లకు ఫిజికల్ డైరెక్టర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం మండలంలోని 16 సచివాలయాల్లో ఈ క్రీడలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌బాబు, డెలీలా, వెంకటరమణయ్య, మధుసూదన్‌రావు, వెంకటసుబ్బమ్మ, వలంటీర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం కోవూరు, పడుగుపాడు సెక్టార్‌కు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఎత్తు, బరువులు తీసి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారి వారి కేంద్రాల పరిధిలో గృహ సందర్శన కార్యక్రమాలను నిర్వహించి గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా రక్తహీనతతో బాధ పడుతుంటే అటువంటి వారి వివరాలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా వారి వారి కేంద్రాల పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రుల్లో అంగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. బల్య వివాహాలు చేయడం వలన వచ్చే నష్టాలను వారికి అర్థమయ్యేరీతిలో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్న లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**వింజమూరు,నవంబర్29,ప్రభాతవార్త :** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, సహచర విద్యార్థులకు బుధవారం శ్రీ ఎన్‌వి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జిల్లేల్ల విజయకుమార్, జి.సాయి, వారి మిత్ర బృందం ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కు కృషి చేయాలని , అత్యుత్తమ మార్కులతో నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు అబ్దుల్ సలాం, మహేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాధన్న నివాళులు



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డులో నివాసముంటున్న వైసీపీ నేత ఎం సంపత్‌కుమార్ పెదనాన్న నరసింహారావు బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు నరసింహారావు మృతదేహానికి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక కోనమ్మతోటలో నివాసముంటున్న వాస్తు బ్రహ్మ రాధాకృష్ణమూర్తి సతీమణి సుభాషిణి అనారోగ్యంతో మృతిచెందింది. వారి మృతదేహానికి కూడా నివాళులర్పించివారి కుటుంబసభ్యులు ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు సభ్యులు ఎం. సౌందర్య, శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## సెక్టార్ అధికారుల నియామకం

**వింజమూరు,నవంబర్29,ప్రభాతవార్త :** వింజమూరు మండల ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వం సెక్టార్ అధికారులను నియమించిందని ఆర్ఒ రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. బుధవారం వింజమూరులోని తహసిల్దార్ కార్యాలయంలో సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈసమావేశంలో జిల్లా



పాలనాధికారి దిశ, నిర్దేశం చేస్తారన్నారు. సెక్టార్ అధికారులు వారికి కేటాయించిన బూత్‌లను పర్యవేక్షించాలన్నారు. ఓటర్లను అవగాహన పరుస్తూ వారిలో చైతన్యం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్పల అన్నప్రసాద వితరణ

**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ నాగవరపమ్మ దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా హరిహరపుత్ర సమాజం ఆధ్వర్యంలో 40 రోజులపాటు దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో అయ్యప్పస్వామికి రుత్వికులు శేఖర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బుధవారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఎస్సై రామకోటయ్య, గండవరం మాజీ సర్పంచ్ మోహన్‌కృష్ణ, కృష్ణారెడ్డి, తదితరులు వ్యవహరించారు.

## ఘనంగా ఆవాజ్ 22వ వార్షికోత్సవ వేడుకలు



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులోని ఆవాజ్ 22వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృద్ధుల సేవా సదన్‌లో ఘనంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ చాన్‌బాషా, సుబ్బారావులు మాట్లాడుతూ తమ వార్షికోత్సవ వేడుకలను ఈ వృద్ధుల మధ్య నిర్వహించుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాలేషా, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**వింజమూరు,నవంబర్29, ప్రభాతవార్త :** వింజమూరులోని పాపిరెడ్డినగర్‌లో శ్రీవేదగాయత్రి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న వేదగాయత్రి అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అప్పయ్యమాలధారణ చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయకర్తలుగా మద్దూరి బాలకృష్ణారెడ్డి-అనిల్‌కుమారి దంపతులు, జైచంద్‌రెడ్డి-శాలిని వ్యవహరించారు. ముందుగా ఆలయంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప, గోవిందమాల ధారణ భక్తులకు బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించామని బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మద్దూరి రాజగోపాల్‌రెడ్డి, రేవునూరి శ్రీనివాసులురెడ్డి, పల్లాల కొండారెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, దాదిబత్తిన గురవారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కన్నీళ్ళు తుడవండి



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి నీళ్ళు వదిలి రైతుల కన్నీళ్ళు తుడవండని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని హరనాథపురం సర్కిల్ వద్ద ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో రైతులతో కలిసి ఇరిగేషన్ ఈఈకి గిరిధర్‌రెడ్డి ఆయనతోపాటు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, సిపిఎం నాయకులు జనార్ధన్, అంజయ్యలు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సాగునీటి సలహామండలి సమావేశంలో రూరల్ నియోజకవర్గంలో రైతుల సమస్యలను ప్రస్తావించి, నీళ్ళు వదిలి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారన్నారు. సుమారు 10వేల ఎకరాలకు రైతులు నార్లుపోసుకున్నారని, 2టీఎంసీల నీళ్ళు తప్పకుండా రైతులకు ఇవ్వాల్సిందేనని లేకుంటే పోరాటాలు తప్పవన్నారు. రూరల్ ప్రాంతానికి నీటిని నిలుపుదల చేసి, మరో ప్రాంతానికి నీళ్ళు ఇవ్వడం బాధకరమన్నారు. అధికారులు ఏసీ గదుల్లో కూర్చోవడం కాదని, పొలాల్లోకి వెళ్ళి రైతులు పడుతున్న బాధలు చూడండన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ కన్వీనర్ పముజుల ప్రదీప్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలి



**సీతారామపురం నవంబర్ 29 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని తహసిల్దారు ఎంవికె సుధాకర్‌రావ విద్యార్దులకు సూచించారు. బుధవారం స్ధానిక సీతారామపురం డిగ్రీ కళాశాల విద్యార్దులకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 18 సంవత్సరాలు నిండిన విద్యార్దులంతా ఇప్పటి నుండే ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఇందుకోసం విద్యార్దులు గ్రామ సచివాలయం ఆన్‌లైన్ నందు ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌లలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్దులకు వివరించారు.అనంతరం సీతారామపురం బిట్2 సచివాలయాన్ని ఆయన తనీకి చేసి రికార్డులు పరిశీలించారు.సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం తహసిల్దారు కార్యాలయం నందు బిఎల్ఒలతో సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి లో హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత

**వరికుంటపాడు,నవంబర్ 29,ప్రభాతవార్త :** ఉపాధి హామి పథకంలో రైతులకు పెద్దపీట వేస్తూ హార్టికల్చర్ కు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనీ ఉదయగిరి క్లస్టర్ ఎపిడి గాయత్రిదేవి తెలిపారు.బుధవారం స్ధానిక ఉపాధి హామి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే గత సంవత్సరానికి సంబంధించి ఆడిట్ జరగనున్నదని,కావున సిబ్బంది అందుకు సంబంధించి రికార్డులను సంసిద్ధం చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు.అలాగే ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రాబోవు ఆర్ధిక సంవత్సరానికి పనులను గుర్తించాలన్నారు.ఈ నూతన పనుల్లో ఎక్కువగా హార్టికల్చర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ ఆమె తెలిపారు.నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు లో భాగంగా మండలానికి 1050 మంజూరు కాగా అందులో 134 ఇళ్ళ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయనీ,వాటికి ఉపాధి హామి ద్వారా 90 రోజుల పనిదినాలు కల్పించి,మస్టర్లు వేయలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమములో క్లస్టర్ టిఎ చెన్నయ్య,టిఎ మూర్తి ,ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓక్కరికి ఓటు హక్కు ను కల్పించండి

**వరికుంటపాడు,నవంబర్ 29,ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓక్కరికి తప్పక ఓటు హక్కు ను కల్పించాలనీ తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు.మంగళవారం స్ధానిక తహశీల్ధార్ కార్యాలయంలో బిఎల్‌వో ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున మాట్లాడుతూ నూతన ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోనే వారికి ప్రత్యేక క్యాంపులను నిర్వహించాలనీ సూచించారు.మార్పులు, చేర్పులు ల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.ఫారం -6,7,8 లకు సంబంధించి దరఖాస్తులను నిశితంగా పరిశీలించి,సకాలంలో ఆన్‌లైన్ లో నమోదు చేయాలనీ బిఎల్‌వో లకు తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున సూచించారు.

## 20లక్షలమందికి ఉద్యోగావకాశాలు



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** : టీడీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్ళ కాలంలో 20లక్షల మందికి ఉద్యోగాలు అవకాశాలు వస్తాయని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించాడు. బుధవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 20వ డివిజను నక్కలగుంటకు చెందిన రాబర్ట్ మిత్రబృందం శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు అండగా ఉండేందుకు ముందుకు వస్తున్న వారందరికీ తాను రుణపడి ఉంటానన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరు మా కుటుంబసభ్యులేనన్నారు. వారికి నా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మహేష్, పోతురాజు రవి, నాటకరాణి నవీన్, ఉన్నం మహేష్, పంబాడి డేవిడ్‌రాజు, బాలసిద్ధయ్య, సుబ్రమణ్యం, రంజిత్, శీను, సాయి, యుగంధర్, శంకర్, వినయ్, గిరీష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యానాదులపై అక్రమ కేసులను తక్షణమే తొలగించాలి



**నెల్లూరు టౌన్ నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** : యానాదులపై అక్రమంగా పెట్టిన కేసులను తక్షణమే తొలగించి, భానుచందర్‌కి న్యాయం చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య, జనసేన నేత గునుకుల కిషోర్, బొబ్బేపల్లి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మనుబోలు మండలం, వీరంపల్లి గ్రామంలోని సబ్‌స్టేషన్‌లో షిఫ్టు ఆపరేటర్‌గా పనిచేస్తున్న భానుచందర్‌ని అన్యాయంగా తొలగించారన్నారు. అతనిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తే చేపడితే, పోలీసు అధికారులు గిరిజన సంఘాల నాయకులపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేశారని ఆరోపించాడు. అన్యాయం జరిగిన గిరిజనుడి పక్షాన పోరాటం చేస్తుంటే పోలీసులు కేసులు బనాయిండం ఏమిటని ఆయన ప్రశ్నించాడు. గిరిజనుడిని తొలగించి గిరిజనేతరుడు అయిన గోనుపల్లి అనిల్‌ని ఉద్యోగంలోని ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నించాడు. అనిల్ అన్న గోనుపల్లి అంకయ్య కూడా అక్కడే షిఫ్ట్ ఆపరేటర్‌గా అక్కడే పనిచేస్తున్నాడని, ఆ సబ్‌స్టేషన్ సురేందర్‌రెడ్డి అడ్డానాని ప్రశ్నించాడు. వీరంపల్లిలో ఉన్న వైసీపీ నేత సురేంద్రరెడ్డి ఏమి చెపితే మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అది చేస్తున్నాడని విమర్శించాడు. కాకాణి ప్రోత్సాహంతోనే పోలీసులు తమపై కేసు నమోదు చేశారన్నారు. తమపై నమోదు చేసిన అక్రమ కేసుపై మరో రెండురోజుల్లో డిల్లీకి వెళ్ళి జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తానని పెంచలయ్య తెలిపారు. రెండురోజుల్లో అన్నిపార్టీలతో దళిత, గిరిజన, బిసి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి,యల్లంపల్లి రమేష్, కొమరిగిరి దయాకర్, ప్రభావతి, గణేష్, లోక్‌సాయి, మాకాని రవీంద్ర, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో శస్త్రచికిత్స విజయవంతం




**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం :** మెడికవర్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇన్స్‌స్టిట్యూట్‌లో అతి క్లిష్టమైన శస్త్రచికిత్సని ఆ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తిచేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో ఉన్న ఆసుపత్రిలోని సమావేశమందిరంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ అవినాష్‌లు మాట్లాడుతూ నగరానికి చెందిన శారద అనే మహిళ శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతుందని తెలిపారు. దానికితోడు శారదకి అధిక బరువు తోడవడంతో పడుకుంటే ఆయాసం ఎక్కువ అవుతోందన్నారు. అందువల్ల ఆమె కుర్చీలో కూర్చొనే నిద్రపోయేదని వివరించారు. ఆ వ్యాధితోపాటు ఆమెకు హైపర్ థైరాయిడిజమ్, స్లీప్ అప్నియ సమస్యలు కూడా ఆమెను ఎక్కువగా బాధపెట్టేవన్నారు. ఆ వ్యాధిని నియంత్రించేందుకు మహానగరాల్లోని ఆసుపత్రులకు వెళ్ళినా రోగం నయం కాకపోవడంతో చివరగా మెడికవర్ క్యాన్సర్ ఇన్స్‌స్టిట్యూట్‌కి రావడం జరిగిందన్నారు. ఆమెకు తాము పరీక్షలు నిర్వహించగా ఛాతి లోపల 10సెంటీమీటర్ల వ్యాసార్ధంతో కూడిన కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ గడ్డ శ్వాసనాళాన్ని అదిమిపెట్టడం వల్లే శ్వాస అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు నిర్ధారించామని వెల్లడించారు. అనస్థీషియా వైద్య నిపుణులు డాక్టర్ రంగనాథ్ బృందంతో కలిసి, ఆమెకు ఛాతిలో ఎన్న గడ్డను శస్త్రచికిత్స చేసి విజయవంతంగా పూర్తిచేశామన్నారు. ఆపరేషన్ అనంతరం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

## సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం మంచిది



**సీతారామపురం నవంబర్ 29 ప్రభాతవార్త** : సేంద్రియ పద్ధతిలో వ్యవసాయపంటలను పండించాలని డిఆర్‌డిఏ వెలుగు ఎపిఎం బిడబ్ల్యూ సుధాకర్‌రావు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని బాలాయపల్లి ,రంగనాయుడుపల్లిలోని పలు పంటలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయంకి సంబందించి పేద రైతులకు రసాయనిక ఎరువులతో సంబంధం లేకుండా వ్యవసాయానికి సంబందించి ఘన జీవామృతం, అదే విధంగా తయారి గురించి ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది ద్వారా వివరించామని వ్యవసాయాన్ని లాభదయకంగా పేద రైతులకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకోసం కూరగాయాల పెంపకానికి వరికి సంబందించి రసాయన ఎరువులతో సంబంధం లేకుండా సేంద్రియ ఎరువులు తయారు చేసే విధానాన్ని వివరించామని అన్నారు.తెగుళ్ళు నివారణ కోసం ఈ యొక్క పలు పద్ధతులను అవలంబించాలని ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది తెలిపారు.ఈకార్యక్రమంలో సిసిలు,విఒఎలు, ఒబి తదితరులు పాల్గోన్నారు.

## డిపిఒని సన్మానించిన నాయకులు,అధికారులు



**సంగం నవంబర్ 29 ప్రభాతవార్త** : డిపిఒగా ముద్దాడి సుష్మితారెడ్డి రెగ్యులర్ కాగా అమెను నాయకులు,అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. సంగం మండలం వైసిపినాయకులు ఆనంప్రసాద్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి, బ్రహ్మారెడ్డి, రమణమ్మ పలువురు ఆమెను సన్మానించారు. గతంలో తామంతా డిపిఎఒ వద్ద విధినిర్వహణ చేసినట్లు వారు తెలిపారు.ఆమె జిల్లా అధికారి కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## గాంధీజీ కలలను సాకారం చేసిన సియం జగన్మోహన్‌రెడ్డి



**కావలి రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త** : జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాపించారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెం గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించేందుకు ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. అందులో భాగంగా చెంచుగానిపాళెంలో ప్రారంభించడం చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో ఏదైనా పనికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ప్రస్తుతం ఎక్కడికీ వెళ్ళకుండా మీ పంచాయతీలలో మీకు కావాల్సిన సేవలు అందిస్తున్న ఘనత సియం జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో పెన్షన్‌కు ఎక్కడికో వెళ్లాల్సి వచ్చిందని ఇప్పుడు ఉదయాన్నే మీ ఇంటి వద్దకు వచ్చి తలుపు తట్టి ఇస్తున్నారని తెలిపారు. విద్య పట్ల సియం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నాడు-నేడు ద్వారా పాఠశాలలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. త్వరలో జాతీయ రహదారి నుండి చెంచుగానిపాళెంకు ప్రధాన రహదారిని త్వరలో వేయడం జరుగుతుందన్నారు. ఎంతో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, నన్ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, ఎంపిడివో కొండయ్య, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, సర్పంచ్ జంపాని జాలమ్మ, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మాజీ ఎంపిపి పర్రి మహేశ్వరి, మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ వైసిపి దివ్యాంగుల అధ్యక్షులు పోసిన వెంకట్రావు, వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్రయాదవ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి ని అంతం చేద్దాం ...

**వరికుంటపాడు,నవంబర్ 29,ప్రభాతవార్త :** 2025 సంవత్సరం నాటికి రాష్ట్రంలో క్షయ వ్యాధిని అంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని వైద్యాధికారిని కె.వనజ అన్నారు.బుధవారం స్థానిక ఆరోగ్యకేంద్రంలో వింజమూరు టిబి యూనిట్ అధికారి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు 6 రకాల న్యూట్రిషన్ కిట్లను అందించారు.ఈ సందర్భంగా వైద్యాధికారిని కె.వనజ మాట్లాడుతూ ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమములో భాగంగా ఆ వ్యాధి తో భాధపడేవారికి త్వరగా కోలుకునేందుకు 6 రకాలతో కూడిన న్యూట్రిషన్ ఆహారాన్ని అందించడం జరిగిందన్నారు.ఈ వ్యాధి గ్రస్తులు వైద్యులు సూచించిన విధంగా ఆరు నెలల పాటు మందులు వాడాలని అన్నారు.రెండు వారాలుకు పైగా దగ్గు ఉన్నవారు తప్పక గళ్ళ పరిక్షను చేయించుకొవాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో సిహెచ్‌వో టి.ఓంకారయ్య,హెల్త్ ఎడ్యూకేటర్ ఎస్‌కె బీబీజాన్,సూపర్‌వైజర్‌లు ఎస్‌కె ఖాజా మొహిద్దిన్,జి.అరుణకుమారి,ఎల్‌టి ఖాజారంతుల్లా ,హెల్త్ అసిస్టెంట్ బి.నారాయణ,సిబ్బంది రత్నకుమారి,వెంకటేష్,శేషమ్మ లు తదితరులు పాల్గొన్నారు.

## 2వ తేదీన పంటపాలెంకి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాక

**ముత్తుకూరు,నవంబర్29,ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పంటపాలెం పంచాయతీలోని అభివృద్ధి పనులు,ప్రారంభోత్సవాలు రెండవ తేదన జరుగుతాయని సర్పంచ్ ఆలపాక సీనయ్య తెలిపారు.పంటపాలెం కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని,ఇంకా ఆయన సహకారంతో మరెన్నో అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఆయనకు మా పంచాయతీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మేకపాటికి అపూర్వ స్వాగతం



**ఉదయగిరి,నవంబర్29,ప్రభాతవార్త** : ఉదయగిరి మండలంలోని అప్పసముద్రం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి,సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి,జడ్పి సభ్యులు మోడి రామాంజనేయులు నాయకత్వంలోని వైసీపీ అభిమానులు,కార్యకర్తలు ఆయనకు పూలజడివానతో ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా మెయిన్ సెంటర్లో గల దివంగతనేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అక్కడే ఉన్న అమ్మవారి గుడిలో దర్శనం చేసుకుని పూజలు నిర్వహించిన అనంతరం మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రజలను సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు మహిళలు భూమిలేదని ఆయన దృష్టికితీసుకునిరాగా అక్కడే ఎమ్ ఆర్‌వోకు వారి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.అదే గ్రామానికి చెందిన చౌదయ్య మూత్రపిండాల వ్యాధితో బాధపడుతుండగా ఆయనకు వెంటనే 10వేల రూపాయల పెన్షన్,డయాలసీస్ సౌకర్యం కల్పించవలసిందిగా అధికారులను ఆదేశించారు.జోరువానను సైతం లెక్కచేయకుండా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రతి ఇంటిని సందర్శించడం ప్రజలకు ఆనందాన్ని కల్గించింది.ఇంతకు ముందు ఉదయగిరి నియోజకవర్గానికి ఉన్న ఎమ్మెల్యేతో కొన్ని కారణాల వల్ల పార్టీకి దూరంగా ఉంటున్న చేజర్ల సుబ్బారెడ్డి,వారి అనుచరులు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసిపోవడం అభిమానులకు,వైసీపీ కార్యకర్తలకు రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చిందని పార్టీ శ్రేణులు తెలిపారు.ఉదయం 10గంటల నుండి మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం 6గంటల వరకు నిర్విరామంగాసాగింది.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి,వెంగల్‌రెడ్డి,రమణారెడ్డి,శ్రీను,హరి,తహశీల్దార్ తానా శ్రీనివాసులురెడ్డి, విఆర్‌వో వెంకట్, సచివాలయ సిబ్బంది,వైసీపీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పంచేడులో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి



**బుచ్చి నవంబర్ 29ప్రభాతవార్త** : సచివాలయాలు,వాలింటర్లు ద్వారా ప్రజలకు అద్భుతమైన పరిపాలన అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి ప్రశంసించారు.మండలంలోని పంచేడు గ్రామంలో ఆంధ్రాకు మరలా జగనే ఎందుకు కావాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా సంక్షేమపథకాలు డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశ చరిత్రలో ఇంత వరకు ఏముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని అన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు శాసనసభ్యులుగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరా. విజయలక్ష్మి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఓ పెంచలశ్యామ్ ఎంపిటిసి విజయ్ ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వినోద్, ప్రదీప్,రాజారెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసీస్ సెంటర్ మంజూరు

**ఉదయగిరి,నవంబర్29,ప్రభాతవార్త** : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి డయాలసీస్ సెంటర్‌ను ప్రభుత్వం మంజూరు చేయడంపై జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్.గాజుల తాజుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లగా ఆయన వెంటనే స్పందించి జిల్లాస్థాయి అధికారులతో మాట్లాడి డయాలసీస్ సెంటర్‌ను మంజూరు చేయించడం జరిగిందని అందుకు ఆయనకు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డిసిహెచ్‌ఎస్ రమేష్‌నాథ్ ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసీస్‌సెంటర్ మంజూరైందని టెండర్లు పిలిచామని త్వరలోనే ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని, మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రజలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసీస్ సెంటర్ ఏర్పాటు చేయడంపై ఉదయగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## రేబాల కాలువ పూడికతీతకు శ్రీకారం



**బుచ్చి నవంబర్ 29 ప్రభాతవార్త** : బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని రేబాల కాలువ పూడికతీతకు శ్రీకారం చుట్టారు.రేబాల కాలువ ప్రధానంగా 16 వవార్డు పరిధిలో రోడ్డుకి ఇరువైపుల పూడిపోయి ఉండగా ఈ విషయాన్ని మున్సిపల్ దృష్టకి తీసుకొని వెళ్లినట్లు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ తెలిపారు.కాలువ పూడికతీతకు శ్రీకారం చుట్టినందుకు ఆమె చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రేబాల కాలువ సుమారు 6,7 వార్డులకు సంబందించి మురుగునీరు తీసుకోని వెళుతుంది. ప్రస్తుతం ఈకాలువ పూడిక తీయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మను సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ బుధవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసానికి విచ్చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆమెను దుశ్సాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు.

## డిశంబరు 15నుంచి ఆడుదాం ఆంధ్రా పోటీలు రూ.10వేలు నుంచి రూ.5లక్షల వరకు బహుమతులు



**వలేటివారిపాలెం నవంబరు 29,ప్రభాతవార్త :** "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమం 2023,డిశంబరు 15వ తేదీ నుంచి 24 జనవరి,2024 వరకు జరుతుందని స్ధానిక ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్ధాయి నుంచి రాష్ట్ర స్ధాయి వరకు క్రికెట్,వాలీబాల్,కబడ్డీ,కోకో,బాడ్మింటన్ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందుకోసం ఆసక్తిగల క్రీడాకారులంతా సంబందిత సచివాలయాలలో డిశంబరు 13వరకు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు,వాలంటీర్లు మినహా మిగిలిన వారంతా అర్హులన్నారు.15ఏళ్ల వయస్సుదాటిన స్త్రీ,పురుషులంతా పాల్గొనవచ్చన్నారు.ఒక్కొక్క క్రీడాకారుడు రెండు క్రీడల్లో పాల్గొనెందుకు అవకాశం ఉందని ఎంపీడీవో తెలిపారు.విజేతలును గుర్తించి నగదు బహుమతులు అందచేయనున్నట్లు ఆయన వివరించారు. ప్రధమ,ద్వితీయ స్ధానం పొందిన విజేతలకు నియోజకవర్గ స్ధాయిలో రూ.20వేలు,రూ.10వేలు, జిల్లా స్ధాయిలో రూ.1లక్ష, రూ.50వేలు, రాష్ట్రస్ధాయిలో రూ.5లక్షలు, రూ.3లక్షలు నగదు బహుమతిగా అందచేయనున్నట్లు ఎంపీడీవో రఫక్ అహ్మద్ వివరించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన క్రీడాకారులకు సూచించారు.

## అప్రమత్తంగా ఉండండి

**వలేటివారిపాలెం నవంబరు 28,ప్రభాతవార్త** : దైనందిన జీవితంలో సంఘవిద్రోహక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వలేటివారిపాలెం ఎస్సై బి.బి. మహంద్రనాయక్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఓమహిళ మెడలో నుంచి బంగారు చైన్‌ను లాక్కొని కేసు స్ధానిక పోలీస్ స్టేషన్‌లో నమోదైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ రాత్రి సుమారు 11గం॥ల ప్రాంతంలో బడేవారిపాలెంకు చెందిన మువ్వా మాల్యాద్రి తన బార్యతో కలిసి టీవీఎస్ మోపెడ్ వాహనంపై బడేవారిపాలెం వస్తుండగా మార్గమద్యంలోని హెరిటేజ్ పాలకేంద్రం సమీపంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మాల్యాద్రి బార్యమెడలోని చైన్ లాక్కొని వెళ్లారన్నారు.బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యజీవితంలో సంఘవిద్రోహక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు,లేదా సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## భావితరాల భవితకు జగన్ భరోసా



**వరికుంటపాడు,నవంబర్ 29,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావితరాల బంగారు భవిష్యత్తుకు భరోసా ఇస్తూ పాలన సాగిస్తున్నారనీ మండల వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ లు అన్నారు.బుధవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి సచివాలయం పరిధిలో ఎంపిటిసి సభ్యురాలు బొల్లా ఆదిలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డ్యాస్ బోర్డు ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద,బడుగు,బలహీన వర్గాలకు,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.నాడు-నేడు కార్యక్రమముతో పాఠశాలలు,వైద్యశాలలను అభివృద్ధి చేశారనీ,ప్రజల ముంగిట పాలన కోసం సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాల నిర్మాణం,ప్రతి సచివాలయం పరిధిలో ఒక వెల్‌నేస్ సెంటర్ లను ఏర్పాటు చేశారన్నారు.జగనన్న సురక్ష,జగనన్న ఆరోగ్య సురక్ష తో అధికారులను,వైద్యసిబ్బంది ప్రజల వద్ద కే పంపి సేవలందించిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వందే అని కొనియాడారు.రైతులకు రైతు భరోసా,సబ్సిడి పై ఎరువులు,విత్తనాలు అందించి రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో గానో కృషి చేసారని ప్రశంసించారు.ప్రజలకు మేలు చేస్తు ,మీ కుటుంబాల్లో నా వలన మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అంటు అడిగిన ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరైన ఉన్నారా...దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి కే అది చెందుతుందని కొనియాడారు. అనంతరం వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వైకాపా జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో స్థానిక వైకాపా నేత బొల్లా మురళి, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు,ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి,వైసిపి జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,స్థానిక నేతలు జంపాల హైమారావు,గుర్రం వెంకటేశ్వర్లు,అడుసుమల్లి సిసింద్రి,దుద్దుకూరి పవన్,కొమటిగుంట్ల శివ,సర్పంచ్‌లు కొండెపోగు దిలీప్‌కుమార్,పేర్లంపాటి పెద్దమౌలాలి, ఉండేలాసుబ్బారెడ్డి ,నాగభూషణం, కుమ్మిత ప్రతాప్‌రెడ్డి, మండలనేతలు కొమ్మలపాటి మాలకొండరావు,గవదకట్ల మల్లికార్జున,మేడసాని చెన్నకేశవులు,మధుసూధన్‌రావు,కాలె రమేష్,పాలకొల్లు తిరుపతిరెడ్డి,ఎంఎల్‌ఓ వేంపల్లి నారాయణరాజు, ఈ ఓఆర్డి సికిందర్,పంచాయతీ కార్యదర్శి పావులూరి సురేష్,వాలంటీర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.